మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట



# ఈ దారి.. నరకానికి రహదారి..!



వెంకటంపల్లి-కమలుద్దీన్‌పూర్ గ్రామాల మధ్య కల్వర్టు దగ్గర ధ్వంసమైన రోడ్డు

ప్రయాణికులు వాహనాలతో రోడ్డు ఎక్కాలంటే రహదారులు నరకయాతనను చూపిస్తూ ప్రధాన రహదారులు నరకానికి దారులుగా గోచరిస్తున్నాయి. మండల పరిధిలోని కమలుద్దీన్‌పూర్ గ్రామాల గుండా వాగుల నుండి ఇసుక టిప్పర్లు మట్టి లోడ్ భారీ వాహన టిప్పర్లు విరామం లేకుండా రణగొణ ధ్వనుల మధ్య విచ్చలవిడిగా తిరుగుతూ రోడ్లను ధ్వంసం చేస్తూ కాంట్రాక్టర్లకు కాసుల పంటను పండిస్తూన్న ఆర్ఎన్‌బీ, పంచాయితీరాజ్ అధికారులు రోడ్లు ధ్వంసం అవుతున్న నిమ్మకు నీరెత్తన్నట్లు మొద్దునిద్రను నటిస్తూ కన్నులు ఉండి చూడలేని గుడ్డి వారిగా మారారని సర్వత్ర మండలంలో విమర్శలు వెల్లువెత్తున్నాయి.

- రోడ్లపై ప్రయాణం..నరకయాతన...
- గుంతల మయంగా రోడ్లు..
- కల్వర్టు ధ్వంసం ప్రయాణానికి ఇబ్బందులు..
- మహ్మదిహుస్సేన్‌పల్లి రోడ్డుకు నిధులు నిల్..



రోడ్డుకాదు నరకపు దారి

ఖిల్లాఘణపురం,డిసెంబర్ 12 ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రోడ్లను మరమ్మత్తులు చేయకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారిపోయాయి. మండల కేంద్రం నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లే దారిలో భారత్ పెట్రోల్ బంకు దగ్గర ప్రధానరహదారి పై పెద్దపెద్ద గోతులు పడి చిరుజల్లులకు రోడ్లు జలాశయాలను తలపించే విధంగా మారిపోయి నరకానికి దారి చూపుతూ అధ్వాన్నంగా మారినా పట్టించుకునే నాదుడు కరువయ్యాడని ప్రయాణికులు వాపోతున్నారు. వెంకటంపల్లి నుండి కమలుద్దీన్‌పూర్ గ్రామానికి వెళ్లే రోడ్లు మార్గమధ్యలో వాగు కల్వర్టు పూర్తిగా ధ్వంసమైరోడ్డు పగిలిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నారు. చిన్నపాటి చిరుజల్లులకు వాగుపారితే ద్విచక్ర వాహనదారులు దాటడానికి సాహసం చేస్తున్నారు. పలు మార్లు వాహనదారులు వాగులో పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి మండల కేంద్రం నుండి పర్వతాపూర్, మామిడిమాడ గ్రామాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులకు నరకాన్ని తలపించేవిధంగా ప్రధాన రహదారి తయారైంది. సల్కెలాపూర్-అప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారి పెద్దపెద్ద గుంతలతో ఉండడంతో వాహనదారులు వాహనాన్ని మొదటి గేరులోనే నడపవలసి ఉంటుంది లేదంటే వాహనాలను గ్యారేజ్ లోకి పంపి వేల కొలది రూపాయలను వాహనాల మెకానిక్ లకు సమర్పించుకోవాలి. అప్పారెడ్డిపల్లి రహదారి అద్వాన్నంగా మారిందని వాహనదారులుగత కొన్ని సంవత్సరాలుగా మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేటికీ మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. కమలొద్దీన్‌పూర్ రోడ్డులో వేలాది వాహనాలు ఇసుక, మట్టితో భారీగా వెళ్తు గ్రామ పంచాయితీలకు ఆదాయాన్ని సమకూర్చిన రోడ్ల మరమ్మత్తులపై శ్రద్ధ వహించకపోవడం దారుణమని వాహనదారులుఅసహనం వ్యక్తం చేస్తున్నారు. తాండాలకు వెళ్లే రహదారుల్లో మలుపుల దగ్గర కంపచెట్లు రోడ్డుకు అడ్డంగా మారిన అధికారులు చూడడంలేదనే ఆపోహలు వినిపిస్తున్నాయి. వనపర్తి నియోజకవర్గంలోని మహ్మద్‌హుస్సేన్ పల్లి గ్రామానికి మండల కేంద్రం నుండి వెళ్లే బీటీ రోడ్డు ధ్వంసమై సంవత్సరాలు గడుస్తున్న నియోజవర్గానికి చివరిలో ఉండడంతో అటు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే కు గానీ ఇటు వనపర్తి నియోజకవర్గ మంత్రి కానీ పట్టించుకున్న పాపాన - మిగతా2లో..

### టెండర్లు పిలిచిన వెంటనే మరమ్మత్తులు..



మండల పరిధిలోని రోడ్లు పాడైన నేపథ్యంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.8కోట్ల।6లక్షల నిధులను మండలానికి కేటాయింపులు తెలంగాణ ప్రభుత్వం చే చేయించారని ఎంపీపీ కృష్ణా నాయక్ తెలిపారు. గ్రామాలకు వెళ్లే ఇంటర్నల్ రోడ్లు మరమ్మత్తు పనులకు టెండర్లు పిలిచిన వెంటనే పనులు ప్రారంభించి మరమ్మత్తులు చేపడతామని నాణ్యమైన రోడ్లు ఉండేలా ప్రత్యేకచర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి రోడ్ల ఆవశ్యకత ఉందని ఆకాంక్షించారు.

ఎంపీపీ కృష్ణ నాయక్

### ప్రమాదాలకు నిలయాలు..



ప్రధాన రోడ్లు ప్రమాదాలకు నిలయాలుగా మారాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంఘం అధ్యక్షులు గంజాయి రమేష్ తెలిపారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం ఇంట ర్నల్ రోడ్లు వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహ్మద్‌హుస్సేన్‌పల్లి రోడ్డుకు నిధులు మంజూరు చేయకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. రోడ్ల మరమ్మత్తు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిం దని ఆరోపించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు రోడ్లు మరమ్మత్తుకు అవసరమైన చోట వినియోగించి నాణ్యమైన పనులుచేపట్టేలా అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.

గంజాయి రమేష్,కాంగ్రెస్ పార్టీ
జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు

---

## విద్యార్థుల ఏకాగ్రతకు
# యోగా తప్పనిసరి...

- నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు



యోగా చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** ఆరోగ్యాన్ని కాపాడేందుకు యోగా చక్కటి క్రీడాంశం. విద్యార్థులు ధృడత్వం సాధిస్తూ మానసికంగా ఒత్తిడిలను అధిగమించేందుకు ఉపయోగపడే యోగాను పాఠశాలల్లో విద్యార్థులకు పకడ్బందిగా అమలు పర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు పేర్కొన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 16వ తేదీ వరకు వ్యాయామ ఉపాధ్యాయులకు యోగా, క్రీడల్లో వస్తున్న నూతన సంస్కరణలపై ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణా తరగతులను డీఈఓ ప్రారంభించి మాట్లాడారు. విద్యారంగంలో యోగాను పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందన్నారు. పాఠశాల స్థాయితో యోగాను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత వ్యాయమ ఉపాధ్యాయులపై ఉందన్నారు.విద్యార్థులకు ఏకాగ్రత తప్పనిసరి అని, యోగాతో ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. విద్యార్థులకు - మిగతా2లో..

---

కలెక్టర్ సాక్షిగా బయటపడిన..
# పంతులమ్మ నిర్లక్ష్యం..!

- పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు స్వయంగా ప్రార్థన చేయించిన కలెక్టర్ వెంకట్‌రావు..
- ప్రధానోపాధ్యాయురాలి సస్పెండ్.. ఆలస్యంగా వచ్చినా మరో టీచర్‌కు మెమో జారీ..
- ఉపాధ్యాయులు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు కలెక్టర్ హెచ్చరిక..
- ఉమ్మడి జిల్లాలో చాలా పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి..



విద్యార్థులతో బ్లాక్ బోర్డుపై రాయిస్తూ వారి సామర్థ్యాలను తెలుసుకుంటున్న కలెక్టర్



కావేరమ్మపేట పాఠశాలలో టీచర్ల రిజిస్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** విద్యా బుద్దులు నేర్పి సమాజంలో ఉన్నత వ్యక్తులుగా భావి భారత పౌరులను తయారు చేయాల్సిన ఉపాధ్యాయులే నిర్లక్ష్యానికి ఆజ్యం పోస్తూ వేలకు వేలు నెల నెల జీతాలు తీసుకుంటూ పాఠశాలలను పట్టించుకోకుండా విద్యార్థుల విద్యను గాలికి వదిలేయడంపై మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్ రావు సోమవారం చేపట్టిన పాఠశాల ఆకస్మిక తనిఖీ ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో కొంతైన మార్పు తెస్తుందో లేదో వేచి చూడాలి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు సరిగ్గా హాజరుకావడం లేదనే ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ వెంకటన రావు సోమవారం ఉదయం 8.55 నిమిషాలకు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటికి పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మీ మరో ఉపాధ్యాయురాలు రాకపోవడంతో కలెక్టరే స్వయంగా విద్యార్థులతో ప్రార్థన చేయించారు. దాదాపు 40 నిమిషాల పాటు 9.35 గంటల వరకు కూడా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మీ పాఠశాలకు రాకపోవడంతో ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. అంతేకాకుండా ఆలస్యంగా వచ్చిన మరో టీచర్ శారద కు మెమో జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. టీచర్లు రోజు ఇదే సమయానికి హాజరవుతున్నారా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య సామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. కొంత మంది విద్యార్థులతో ఎ, బీ, సీ, డీ, లెక్కలు బ్లాక్ బోర్డుపై రాయించి చదువులో విద్యార్థులు వెనకపడి ఉండడంపై కలెక్టర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓ, డీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు నిర్లక్ష్యాన్ని వీడి పద్ధతి మార్చుకుంటే బాగుటుంది లేదంటే తరచుగా పాఠశాలలను తనిఖీ చేస్తా నిర్లక్ష్యం వహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు తమ పిల్లలకు ఇలాంటి విద్యే చెప్పిస్తున్నారా అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రశ్నించారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఏకోపాధ్యాయ పాఠశాలలతో పాటు గిరిజన తాండాల్లో కూడా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కొనసాగుతుంది. ఇక ఇద్దరు, ముగ్గురు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వంతుల వారిగా పాఠశాలకు హాజరవుతూ ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలల్లో సెలవు చీటీలను పెడుతూ మరుసటి రోజు సంతకాలు - మిగతా2లో..

---

## ప్రజావాణి అర్జీలను
# వెంటనే పరిష్కరించండి..

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించండి..
జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషు..



ప్రజావాణి లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులతో ఆమె మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్‌లకు సంబందించిన దరఖాస్తులు 7 స్వీకరించినట్లు, ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు 20 మొత్తం 27 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశీశ్ సంగ్వాన్, (రెవెన్యూ) డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---



### ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశం

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు12 ప్రభాతవార్త:** సోమవారం ఆయన నూతన కలెక్టరేట్ కార్యాలయంలో మొదటిసారి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా జిల్లా - మిగతా2లో..



### భూమికి టైటిల్‌ను పరిశీలించి పరిహారం అందేవిధంగా చూడాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :** సంగంబండ, జూరాల ప్రాజెక్టు కాలువల నిర్మాణానికై సేకరించిన భూమి టైటిల్‌ను పరిశీలించి పరిహారం అందే విధంగా చూడాలని టైటిల్ పరిశీలన పూర్తి చేసి పరిహారం చెల్లించి భూమిని - మిగతా2లో..



### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**కెటిదొడ్డి, డిసెంబరు 12 ప్రభాతవార్త :** సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం - మిగతా2లో..

---

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..

మున్సిపల్, పంచాయితీరాజ్, మిషన్‌భగీరథ, విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబందిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీ ఓసీ సమావేశ మందిరంలో పంచాయితీరాజ్, మున్సిపల్, మిషన్ భగీరథ, విద్యుత్తు శాఖ అధికారులతో రెండు పడక గదుల ఇండ్లపై ఆమె సమన్వయ కమిటీ సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో విద్యుత్ కనెక్షన్‌లు అందించాలని, అవసరమైన చోట విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నల్ల నీళ్లు అందించాలని ఆమె తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. చిట్యాల, అప్పాయిపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని ప్రజలు ప్రతి ఇంటికి వ్యక్తిగత మీటర్‌ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. వెల్టూరు, సోళీపూర్, శ్రీరంగాపూర్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటి పనులు పూర్తి చేసిన వెంటనే అందుబాటులోకి తేవాలని ఆమె ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఐదు ఫీట్ల స్థలాన్ని వదిలి ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆమె తెలిపారు. పెండింగ్ పనులను మూడు రోజుల లోపల పూర్తి చేసి వివరాలు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఈఈ మల్లయ్య, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ నాగేంద్ర కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశానికి హాజరైన అధికారులు

---

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ పట్టణంలోని సాసబ్‌షాహీ గుట్టలో ఇటీవల చనిపోయిన రెహమానుల్లా కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. పట్టణంలో సాసబ్‌షాహీ గుట్టలో ఇటీవల చనిపోయిన రెహమానుల్లా కుటుంబానికి స్థానిక మార్కెట్ కమిటి ఛైర్మన్ రెహమాన్‌తో కలిసి ఆర్థిక సాయంను రాష్ట్ర మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో రూ. 6 లక్షలను రెహమానుల్లా తండ్రి రఫీ ఉల్లాకు అందించారు. కార్యక్రమంలో హన్వాడ ఎంపిపి బాలరాజు, భూత్పూర్ కౌన్సిలర్ నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



12ఎంబిఎన్ఆర్ 24: ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి

---

## మన్యంకొండ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 12 ప్రభాతవార్త :** మన్యంకొండ దేవాలయాభివృద్ధిపై రాష్ట్ర మంత్రి డి.వి. శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల కొంగు బంగారం మన్యంకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం సందర్శన కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం అత్యాధునాతన రోప్‌వే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేవాలయానికి వెళ్లే దారిలో వరాహస్వామి భారీవిగ్రహం ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. మన్యంకొండ దేవాలయంలో నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. కళ్యాణకట్ట, కోనేరు అభివృద్ధి, మోడ్రన్ పద్ధతిలో స్టాల్స్ ఏర్పాటు, విఐపి గెస్ట్ రూంల నిర్మాణంపై వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు దక్షిణ తెలంగాణలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం మన్యంకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధిపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాలయ ఆగమశాస్త్రం ప్రకారం దేవాలయం ప్రాశస్త్యంకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరిగేలా పండితులు, వాస్తు ప్రకారం నిర్మాణాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మన్యంకొండకు తరలివచ్చే వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఆధునిక కిచెన్‌తోపాటు నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించాలని మంత్రి ఆదేశించారు. గతంలో మన్యంకొండలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బడ్జెట్ హోటల్, పర్యాటకుల/ భక్తుల కోసం రూమ్‌ల నిర్మాణం, కళ్యాణ మంపడం, భోజనశాల నిర్మాణ పనులపై చర్చించారు. పనులను వేగవంతం చేయాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటితో పాటు మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూగంజ్‌లోని లక్ష్మి నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, అప్రోచ్ రోడ్డు నిర్మాణంపై మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అధికారులతో చర్చించారు.

## బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి...

**వెల్దండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**వెల్దండ మండలం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారి నుంచి నారాయణపూర్, చెర్కూర్ గ్రామాల వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్, రాజశేఖర్‌లతో పాటు పలువురు నాయకులు వినతి పత్రం ఎమ్మెల్సీకి అందించారు. అదే విధంగా డీ-82లో భూములు కోల్పోయిన రైతులకు భూనష్ట పరిహారం అందించాలని భూ నిర్వాసితులు ఎమ్మెల్సీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి నారాయణపూర్, చెర్కూర్ గ్రామాల వరకు బీటీ రోడ్డు మంజూరుకు కృషి చేయడంతో పాటు భూ నిర్వాసితులకు వెంటనే భూ నష్ట పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోళి సురేందర్‌రెడ్డి, వెంకటయ్య, నర్సింహ్మ, చెన్నయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## గీత కార్మికుడికి పార్టీ ప్రమాద భీమా అందజేత...

**వెల్దండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కేశమోని యాదయ్య తాటిచెట్టు మీద నుంచి క్రింద పడి మృతి చెందాడు. మృతునికి కాంగ్రెస్ పార్టీ డీజీటల్ సభ్యత్వం కలిగి ఉండటంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రమాద భీమా చెక్కును జవహర్‌లాల్ బాలల వేధిక రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా అశ్లేషావంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మృతుడి భార్య యాదమ్మకు అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శేఖర్, సేవాదల్ ఉపాధ్యక్షులు పుల్లయ్య, ఎంపీటీసీ చల్లా వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు శివనాయక్, చందునాయక్, మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చందు, శివనాయక్, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.



## పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని కోరుతూ వినతి....

**వెల్దండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ మోహన్‌లాల్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా పంచాయతీల సిబ్బంది అధ్యక్షులు మురళీధర్, మండల అధ్యక్షులు కాటమోని యాదయ్యల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేతనాలను విడుదల చేసి ఆదుకోవడంతో పాటు నెలకు రూ.19వేలు అందజేస్తూ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు బొజ్జయ్య, మహిపాల్, రాజేష్, వెంకటయ్య, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోని ప్రభుత్వ ఆర్ట్స్ ఆండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ తెలిపారు. రక్తదాన శిబిరాన్ని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు రక్తదా నం చేశారు. రక్తదానం చేసిన వారికి అడి షనల్ ఎస్పీ రామేశ్వర్‌రావు ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, బ్యాంక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

**వెల్దండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకాపు శివసేనరెడ్డిని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన తక్కలపల్లి శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే దిశగా పనిచేయాలన్నారు. అదే విధంగా కార్యదర్శిగా ఎన్నికైన తక్కలపల్లి శేఖర్‌ను అభినందించారు.



## విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు పెంచాలి...

**-సెక్టోరియల్ అధికారి సతీష్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు పెంచాలని సెక్టోరియల్ అధికారి సతీష్‌కుమార్ అ న్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ మం డలం కుమ్మెర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్ తనిఖీ చేసి తొలిమెట్టు అమలు ను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యాబోధనలో ప్రవేశ పెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సవాలుగా స్వీకరించి జయప్రదం చేయాలన్నారు. ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అన్ని అంశాలపై కనీస పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మౌళిక భాష, గణిత సామర్థ్యాల సాధన అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారితో చదివించడంతో పాటు బోర్డుపై పలు అంశాలను రాయించారు. ఆయన వెంట స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, కొమ్మెర పాఠశాల హెచ్ఎం కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి..

**తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఆండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుదుద్దిన్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఆండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుదుద్దిన్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయుష్మాన్ భారత్‌లోని అబ్బ కార్డులను ఎఎన్ఎంలతో ఇప్పించే పనిని ఆరోగ్య శాఖ చేస్తున్నదని, గతంలో ఇచ్చిన విధంగా ఆరోగ్య మిత్రలే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలువులు ఇవ్వాలని కోరారు. పని భారం తగ్గించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికై మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు, ఎఎన్ఎంలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సుగుణ, హైమావతి, కళావతి, పర్వీన్, జలజ,పుష్ప తదితరులు ఉన్నారు.




# నేరస్థులకు శిక్ష పడేలా పోలీసుల ఇన్వెస్టిగేషన్ ఉండాలి..



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న కమల్‌హాసన్ రెడ్డి



కమల్‌హాసన్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న ఎస్పీ అపూర్వరావు



పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడుతున్న ఐజీ

**రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి..**

**ప్రతి పిటీషన్ లో ఉన్న విచారణ రిపోర్టును విధిగా పరిశీలించండి..**

**ఛార్జ్ షీట్, ఇంటరాగేషన్ రిపోర్టు ఆన్‌లైన్ లో నమోదు చేయాలి...**

**హైదరాబాద్ వెస్ట్ జోన్ ఐజీ కమలహాసన్ రెడ్డి.**

**వనపర్తి క్రైమ్,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వెస్ట్ జోన్ హైదరాబాద్ కమల్‌హాసన్ రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు లతో కలిసి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో రికార్డులను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అందులో బాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసుల వివరాలను పోలీస్ స్టేషన్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ నిర్వహణ ఎలా అమలవుతుందని, గత సంవత్సరం పోలీస్ స్టేషన్ లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయని, ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డవి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కుగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు నేరస్తుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయని తదితర వివరాలను శ్రీరంగాపూర్ ఎస్సై ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని 5ఎస్ అమలు తీరును, గ్రేవ్ కేసులకు సంబంధించి సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు ఆన్‌లైన్ లో పిటీషన్ మేనేజ్‌మెంట్ లో ఎంట్రీ డేటాను, పిటిషన్ ఫైల్‌లో ఉన్న ఎంక్వేరి రిపోర్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసుల సీడీ ఫైల్స్ ను, క్రైమ్ మెమోస్, క్రైమ్ డైజెస్ట్ రికార్డులను, పీటీ కేసు ఫైల్స్‌ను ఆయన పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ప్రతి సీడీ ఫైల్ లో ప్లాన్ ఆఫ్ రియాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, గ్రేవ్ కేసులలో యుఐని తగ్గించాలని ఎస్సై ని ఆదేశించారు. గ్రేవ్ కేసుల విషయంలో సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టులో నమోదు చేస్తున్న ఎఫ్ఐఆర్, సీడీఆర్, పార్ట్ వన్, పార్టు టు, డిమాండ్ డైరీ, చార్జీ షీట్, ఇంటరాగేషన్ రిపోర్ట్స్ ను ఆన్‌లైన్‌లో ఎంట్రీ అవుతున్న తీరును పరిశీలించారు. అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. అలాగే బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించేలా ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై కేటి మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట సాగు పెరిగి రైస్ మిల్లులకు గిరాకీ..

**రైస్ మిల్ ను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి..**

**జల్లాఘణపురం,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీటి రాకతో పంట సాగు పెరిగి రైస్ మిల్లులకు గిరాకీ పెరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. మండల పరిధిలోని పర్వతాపురం గ్రామ పంచాయితీ పరిధిలో శ్రీ గురుదత్త రైస్ మిల్లు మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రతి గ్రామానికి కృష్ణ నీటిని తరలించి భూములను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా దళారీ వ్యవస్థ లేకుండా కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతునే రాజు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న భరోసాతో రైతులు పుష్కలంగా పంటలు పండిస్తున్నారని ఆకాంక్షించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా రైస్ మిల్లరంల దగ్గర ధాన్యపు రాశుల బస్తాలు నిండుగా దర్శనిమిస్తున్నాయని అన్నారు. పంట సేద్యం పెరగడంతోనే రైస్ మిల్లర్లకు గిరాకీ పెరిగిందని అన్నారు. రైతులు వ్యాపారస్తులు అన్ని రంగాల వారు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని అన్నారు. అంతకుముందు రైస్ మిల్లర్ ఓనర్ కూతుళ్ల పుట్టుచీర ఫంక్షన్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి సర్పంచులు నిర్మలా సుదర్శనచారి, డా.వెంకటరమణ, బాలాంజనేయులు గౌడ్, పీనా నాయక్, సతీష్, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు బాలీశ్వర్ రెడ్డి, పురేందర్ రెడ్డి, నరేందర్ బాబు, రైస్ మిల్లర్లు ఎస్వీ రమేష్, వేణుగోపాల్, పాలావది రాజు శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య గౌడ్, బుచ్చిబాబు గౌడ్, తస్యం, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.



రైస్ మిల్ ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్ రెడ్డి

# ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలి

మొదటిపేజీ తరువాయి భాగం...

అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యను ఆశావాద దృక్పథంతో ఆలోచించి పరిష్కరించాలని, దీనివల్ల ఫిర్యాదుదారులకు, లబ్ధిదారుల కు మేలు కలుగుతుందని అన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే ఎందుకు పరిష్కారం కావడం లేదో కూడా ఫిర్యాదుదారునికి రాతపూర్వకంగా తెలియజేయాల్సి న బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి సమయపాలన పాటించాలని, త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాల యంలో బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ప్రత్యేక అధికారులు వారానికి 2సార్లు మండలాలకు వెళ్లాలని, వెళ్లినప్పుడు తప్పనిసరిగా ప్రజలకు సేవలందించే ముఖ్యమైన సంస్థలను తనిఖీ చేయా ల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా చౌకధర దుకాణాలు, పాఠశాల లు, హాస్టళ్లు, అంగన్‌వాడి కేంద్రాలు, తదితర వాటిని తప్పనిసరిగా తనిఖీ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రజావాణితో పాటు, ఇతర సందర్భాలలో ఫిర్యాదుదారులు సమర్పించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చర్య లు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించాలని, అవసరమైతే ఫిర్యాదుదారుని పిలిపించుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనల మేరకు వారం రోజుల్లో నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మొదటి ప్రజావాణి నిర్వహిస్తామని ప్రజలకు తెలియజేయడం జరిగిందని,చెప్పినట్లుగానే జిల్లాఅధికారులందరు వారికార్యాలయాలను నూతనకలెక్టర్ కార్యాలయానికి తరలిం చడమే కాకుండా సోమవారం ప్రజావాణిని నూతన కలెక్టర్‌లో నిర్వహించడంపై అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డిఆర్‌డిఓ యాదయ్య, జిల్లా అధికారులు హాజరయ్యారు.



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

# భూమికి టైటిల్‌ను పరిశీలించి పరిహారం అందేవిధంగా చూడాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశహాల్‌లో ఆర్డీఓ, రెవెన్యూ కార్యాలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూసేకరణ, కళ్యాణలక్ష్మి పథకాలపై సమీక్షించారు. సంగంబండ, జూరాల కాలువల ఏర్పాటుకై భూసేకరణ జరిపి తీసుకున్న భూములకు సంబంధించి అవార్డు పాస్‌చేసి పరిహారం డబ్బులు కోర్టులో జమచేసి ఉన్నాయని వాటికి సంబంధించి టైటిల్ సరిగ్గా ఉన్న వారిని గుర్తించి పరిహారం డబ్బులు చెల్లించి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన భూమిని ఇరిగేషన్ అధికారులతో సర్వే చేసి కాలువల నిర్మాణానికి అప్పగించాలన్నారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా భూములను సేకరించడం జరిగిందని వాటికి సంబంధించిన వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ నిర్వాసితుల గ్రామాలు, అక్కడి స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి,ఇప్పుడున్న స్థితిగతులు ఏంటని ప్రశ్నించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ సిబ్బందితో కూడా సమీక్ష నిర్వహించి కళ్యాణలక్ష్మిలో పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరితగతిన క్లియర్ చేయాలని, అలాగే ల్యాండ్ ఆక్వాజిషన్ విభాగం వివిధ విభాగాలలో ఉన్న సిబ్బంది వారిగా వారు నిర్వహించే విభాగాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పద్మజారాణ, డిటి రవిందర్‌రెడ్డి, ఆర్‌టిడి తహసిల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్‌డిసి సర్వే తాను, డిటి రాజగనేషణ్, ఆర్డీఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

కలెక్టరేట్ సమావేశాలు ఏర్పాటు చేసిన ప్రజావాణిలో 53 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామం సర్వే ంబర్ 128, చాగాపురం సర్వే నం. 633, గ్రామాల నుండి భూములకు సంబంధించిన దరఖాస్తుదారులు భూమి వేరే వారి పేర్లు చూపించడం జరుగుతుందని తెలిపారు. ఇటిక్యాల తహసిల్దార్‌కు సర్వే నంబర్‌కు సంబంధించిన రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. గట్టు, అయిజ మండలాల వివిధ భూ సమస్యలు వచ్చినవని, భూ సమస్యలకు సంబంధించి తక్షణమే రిపోర్టు ఇవ్వాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. సమాచారాన్ని దరఖాస్తుదారులకు వివరంగా తెలియపరచాలన్నారు. విద్యాశాఖ 2, వ్యవసాయశాఖ 2, ఆసరా పెన్షన్లు 12, భూ సమస్యలు 37 మొత్తం 53 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా మరింత వేగంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, భూ తగాదాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇటిక్యాల తహసిల్దార్‌కు సర్వే నంబర్‌కు సంబంధించిన రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. గట్టు, అయిజ మండలాల వివిధ భూ సమస్యలు వచ్చినవని భూ సమస్యలకు సంబంధించి తక్షణమే రిపోర్టు ఇవ్వాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. సమాచారాన్ని దరఖాస్తుదారులకు వివరంగా తెలియపరచాలన్నారు. విద్యాశాఖ 2,వ్యవసాయశాఖ 2, ఆసరా పెన్షన్లు 12, భూ సమస్యలు 37 మొత్తం 53 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా మరింత వేగంగా సేవలందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, భూ తగాదాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తులు) అపూర్వ చౌహాన్, ఏఓ యాదగిరి, జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్

## దివ్యాంగులు బస్సు సౌకర్యానికి పత్రాలు సమర్పించాలి...

**వెల్దండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో ఉన్న దివ్యాంగులు బస్‌పాస్ సౌకర్యానికి పత్రాలు సమర్పించాలని ఎపీఎం రాములునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5గంటల వరకు అర్హత కలిగిన దివ్యాంగులు సదరన్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, పాస్ పార్ట్‌సైజు ఫోటో, ఫోన్ నెంబర్లతో కూడిన జిరాక్స్ సెంటర్ వెల్దండ మహిళా సెంటర్‌లో సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని మండల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కలెక్టర్ సాక్షిగా బయటపడిన పంతులమ్మ నిర్లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి భాగం...

చేసి అధికారులకు దొరికిపోకుండా మేనేజ్ చేసుకుంటున్నారు. ప్రైవేటు వ్యాపారాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. అన్ని జిల్లాల్లోని కలెక్టర్లు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మాదిరిగా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తే ఆయా జిల్లాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వీడి కొంత కాకున్నా కొంత అయినా ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడే అవకాశం ఉంది.



## ఈ దారి.. నరకానికి రహదారి..!

మొదటి పేజీ తరువాయి భాగం...

పోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మండల పరిధిలో రోడ్ల మరమ్మతుకు రూ. 8కోట్ల 16లక్షల నిధులు మంజూరుచేసిన అవసరమైన చోటల ఖర్చు చేయడంలేదనే ఆరోపణలు మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఇంటర్నల్ రోడ్డులోని మార్గాలు అధ్వాన్నంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల మయం అయిన రోడ్లలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర గ్రామాలకు ప్రయాణాలు చేయాలంటే ప్రైవేటు వాహనాలు, ఆటోలపై గ్రామస్తులు ఒళ్లు హూనమై అనారోగ్యాల పాలు కావడంతో పాటు గాయాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ప్రమాదాలు జరగకముందే ఆర్ఎన్‌బీ, పంచాయితీ రాజ్ అధికారులు మంజూరు అయిన నిధులను సక్రమంగా వినియోగించి ప్రమాదాలను నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఖిల్లాఘణపురం నుండి మామిడిమాడకు వెళ్లే మార్గంలోని రోడ్డు

## ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబర్ 12, ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో ని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవా రం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి బాధితులు ఫిర్యాదులను అందించారు. మొత్తం 37 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో పీడీడీఆర్డీఏ నర్సింగ్‌రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



## అధికారులు చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

**నారాయణపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి మండలాల ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల ఆర్జీలను ఆయన స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి, మయాంక్‌మిత్తల్, ఏఓ నర్సింగ్‌రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రతకు యోగా తప్పనిసరి...

మొదటి పేజీ తరువాయి భాగం..

శక్తి సామర్థ్యాల పరీక్ష నిర్వహించి వారిని క్రీడల్లో ప్రొత్సహించాలన్నారు.పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర అద్వితీయమైనదని కొనియడారు. ఐదురోజుల పాటు యోగాపై వ్యాయమ ఉపాధ్యాయులకు శిక్షణ అరుణను, యోగా సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సతీష్‌కుమార్, యస్.జి.ఎఫ్ సెక్రటరి ప్రసాద్‌గౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర శెట్టి, అరుణ,యోగా ట్రైనర్ జశ్వంత్, 91 మంది వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్




నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ రంజిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మల్దకల్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా స్వామివారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, నజుముల్లా, కార్యదర్శి తిమ్మప్ప, ఉప్పరి కృష్ణ, గోపాల్, హనుమేష్, రామాంజనేయులు, రంగస్వామి, నాగేష్, రమేష్,తిమ్మప్ప, లక్ష్మన్న, ఆశన్న, నేతన్‌లతో పాటు గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, ఆలూర్ వెంకట్ రాములు,ఉలిగెప్ప మోహన్, జమ్మన్న, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమనగౌడ్, ఎల్లేష్, ధరూర్ మండల నాయకులు గోవిందు, మునెప్ప, రంగస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ బృందం

**నారాయణపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళబృందం, షీటీం,ఆంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా విని యోగించడం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేదింపులు, లీడర్‌షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ మొదలగు విష యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకున్న దశలో చదువుకోవాలని, చిన్న చిన్న కారణాలతో బడి మానేసి పనులకు వెళ్లరాదని, తోటి విద్యార్థులు ఎవరైనా బడి మానేసి పనులకు వెళ్లిన, బాలకార్మికులుగా పనిచేసిన పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువుకోవాలని తల్లిద ండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యా ర్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబర్చాలని, ఆటలు ఆడడం వల్ల శారీరక ధారుఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. మహిళలు, ఆడపి ల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీ సులకు తెలపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్‌బెల్టు ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపర్చాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్,లింగన్న, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషక ఆహారం అందించాలి



అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు గుడ్డు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటరమణ

**ఖిల్లాఘణపురం,డిసెంబర్12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ క్యామ వెంకటరమణ సోమవారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు, మహిళలకు పోషకాహారం అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. మహిళలకు గుడ్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందించే పోషక పదార్థాలను లబ్దిదారులకు చేరే విధంగా చూడాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుం టామని అన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు అక్షరాలు నేర్పాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని నమోదు చేయడంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మహిథలు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా ముత్యాలు ఎన్నిక




**పదర, డిసెంబరు 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గంగా ఎన్నికైన బాలుస అరుణ శ్రీనివాసులు వీరితో పాటు డైరెక్టర్లు సోమ వారం గువ్వల బాలరాజ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్ట ర్‌గా పదర మండలానికి చెందిన తగుల ముత్యాలు యాదవ్, మూడు మిళ్ల గ్రామానికి చెందిన కృష్ణలు ఎన్నికయ్యారు. వీరికి మండల కేంద్రాని కి చెందిన టిఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వనపర్తి మున్సిపాలిటీ ట్యాక్స్ వసూళ్లలో జరిగిన అవినీతిపై విచారించండి

*అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్‌కు వినతిపత్రం ఇచ్చిన బీఎస్పీ నాయకులు*

**వనపర్తి టౌన్,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుండి ట్యాక్స్‌ల వసూళ్లలో జరిగిన అక్రమాలు, అవినీతిలో మున్సిఆపలిటీ అధికారుల హస్తము న్నట్లు అనుమానాలు ఉన్నందున పై అవినీతి పై లోతుగా సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని నగదును చట్టపరంగా రికవరీ చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని అక్రమాలు జరిగినా చూస్తూ నిర్లక్ష్యం వహించిన తన అసమర్థతను చాటుకున్న మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని, బాధ్యులైన వారందరిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీఎస్పీ పార్టీ ఇన్చార్జ్ గణపురం కృష్ణ, జిల్లా అధ్యక్షులు నాగనమోనీ చెన్నరాములు ముది రాజ్, ఉపాధ్యక్షులు చింతకుంట చిరంజీవి, జిల్లా నాయకులు బహుజన రమేష్ పాల్గొన్నారు.



# సాగునీటి రాకతో పెరిగిన ఉపాధి అవకాశాలు

◆ఊరూర దర్శనమిస్తున్న ధాన్యపు రాశులు ◆వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్ ప్రభుత్వం ◆రైతు ఆగ్రోస్ రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



రైతు ఆగ్రోస్ రైస్ మిల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు తో రాష్ట్రంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణంతో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు పెరిగి వలసల జిల్లాకే ఇతర జిల్లాల నుండి ఉపాధి కోసం కూలీలు వలస వస్తున్నారని దేవర కద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం కొత్తకోట మండలం ముమ్మళ్లపల్లి శివారులో వ్యాపారి విశ్వనాదం వెంకటరమణ శెట్టి నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ఆగ్రోస్ ఇండస్ట్రీస్ (రైస్‌మిల్) ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభి ంచారు. ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి విశ్వనాదం లక్ష్మీ, ఎంపీపీ గుంత మౌనిక, బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీరు రాకతో రాష్ట్రంలోని ఏ గ్రామం లో చూసినా ధాన్యపు రాశులు కనిపిస్తున్నాయని ఒకప్పుడు వ్యవ సాయం దండుగ అన్నవారే కేసీఆర్ నాయకత్వంలో వ్యవసా యాన్ని పండగలా చేసామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరి ధాన్యం పెద్దఎత్తున దిగుబడి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దాంతో రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లుల ఏర్పాటు కూడా పెరిగి మహిళలు, హమాలీలకు, నిర్మాణరంగ కూలీలకు ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున పెరిగాయని పేద, మధ్యతరగతి వ్యక్తులు కూడా యువ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని రైస్ మిల్ నిర్వాహకులు విశ్వనాదం వెంకటరమణ ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మెన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, డీసీసీబ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీను, సింగిల్‌విండో ఛైర్మెన్ వాసుదేవా రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు హనుమంతు యాదవ్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆర్యవైశ్య సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు విశ్వనాదం లక్ష్మీ



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విశ్వనాదం వెంకటరమణ కుటుంబ సభ్యులు

## పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

●రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



విద్యార్థిని మాధురికి రూ.25వేల ఆర్థిక సాయం చేస్తూ చెక్కును అందజేస్తున్న ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాన రాష్ట్ర ముఖ్మంత్రిగా ఉద్యమనేత కేసీఆర్ ఉండడం తెలంగాణ ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమని పేద ప్రజల పక్షపాతిగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తు న్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముమ్మళ్లపల్లి దగ్గర రైతు ఆగ్రోస్ రైస్‌మిల్ ను ప్రారింభించేందుకు వచ్చిన ఆయన రైస్ మిల్ ప్రారంభించిన అనంతరం నియోజకవర్గంలోని 25మంది లబ్దిదారులకు మం జూరైన సీఎం సహాయ నిధి, షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కు లను అందజేశారు. అనంతరం లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలిపివేయకుండా కొనసాగించిన మహానేత కేసీఆర్ అని రైతు భీమా, రైతు బంధు వంటి పథకాలను ప్రారం భించి దేశానికే సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అండగా నిలుస్తుందని పేద ఆడపిల్లల పెళ్లిల్ల కోసం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను అమలు చేసి ఆడపిల్లల పెళ్లిలు తల్లి దండ్రులకు భారం కాకుండా పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టాడని ఆయన అన్నారు. కొత్తకోట మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థిని మాధురి మెడికల్ కళాశాలలో సీటు రావడం జరిగింది. పేదరికంలోఉన్న మాధురికి ఎమ్మెల్యే తన సొంతంగా రూ.25 వేలు విద్యార్థినికి అందజేశారు. మాధూరి తండ్రి ఆంజనేయులు ఇటీవలె అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఎంపీపీ గుంత మౌనిక విద్యార్థిని పరిసింథతిని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకురావ డంతో ఉన్నత చదువుల కోసం రూ.25వేల ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక తదితరులు ఉన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

మున్సిపాలిటీల పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్12 ప్రభాతవార్త:** వనపర్తి మున్సి పాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మున్సి పాలిటీ ఇంజనీరింగ్, శానిటరీ, మిషన్ భగీరథ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వివిధ మున్సిపాలిటీల పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మున్సిపల్ పరిధిలో వసూలు చేయాల్సిన ఆస్థి పన్ను, విద్యుత్, నల్ల పన్నులను బిల్ కలెక్టర్ ద్వారా త్వరగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్సులు పెంచా లని ఆయన తెలిపారు. నర్సరీలలో ఏర్పాటు చేసిన సంచులను త్వరగా నింపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి,పంచాయితీ రాజ్ అధి కారులు, మిషన్ భగీరథ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అలంపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా

● అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ● మండలంలో సుడిగాలి పర్యటన చేసిన అలంపూర్ ఎమ్మెల్యే



సాతర్లలో ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ జయచంద్రారెడ్డి

**ఇటిక్యాల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజక వర్గాన్ని ప్రజల సహకారంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులను మంజూరు చేయించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం గ్రామాల ప్రజలకు వివ రించారు. సోమవారం మండల పరిధిలోని సాతర్ల, ఉదండా పూర్,షాబాద్, వేముల గ్రామాలలో ఎమ్మెల్యే అబ్రహాం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలతో రైతు వేదిక లలో సమావేశమై సాతర్ల సర్పంచ్ జయచంద్రారెడ్డి, షాబాద్ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల బిఆర్‌ఎస్ పార్టీ నాయ కులు ప్రజలతో సమావేశమై గ్రామాలలోని పెండింగ్ పనులను, చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఉమ్మడి రాష్ట్రంలో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై గత పాలకులు దృష్టి సారిం చలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ పాల నలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్,అర్హులైన వారందరికి వివిధ రకాల పింఛన్లు ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామాలలో దళిత బంధు, సొంతింటి స్థలమున్న వారికి రూ. 3 లక్షలతో ఇల్లు కట్టు కునేందుకు అర్హులైన వారి జాబితాను స్థానిక గ్రామాల ప్రజా ప్రతినిధులు వారి జాబితాను ఎంపిక చేయాలని ఆదేశించారు. దేశ సంపదనుఅన్ని రకాల వనరులను కొల్లగొడుతున్న కారణంగా బిజెపిపార్టీని ఎదుర్కొనేందుకుగాను ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీ య రాజకీయాల్లోకి వెళ్తున్నట్లు గ్రామాల ప్రజలకు వివరించారు. తెలంగాణ ఖ్యాతిని, దేశవ్యాప్తంగా ప్రజలకు వినిపించేందుకు దేశ రాజధానిల గులాబీ జెండా ఎగురవేసేందుకు దేశ రాజధానిల గులాబీ జెండాఎగురవేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నా రని అందుకు ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎంపిటిసి కేశన్న,నాయకులు తిరుమలరెడ్డి, తిరుపతిరెడ్డి, నడి ఎన్న, దానం సోలన్న, పరమేష్‌గౌడ్, సూరి, వెంకన్న, ఖాజా, దావీదు, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఆహ్వాన పత్రికలు

### జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ ఖాజ కుతుబుద్దిన్



ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఖాజాకుతుబుద్దిన్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఉత్తమ సేవలకు గాను బంగారు పతకాలు, సేవా పతకా లు సాధించిన జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈఓ లకు ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఖాజా కుతుబుద్దిన్ ఆహ్వాన పత్రికలను అందజేశారు. 2019 20, 2020 21, 2021 22 వార్షిక సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు అందించిన వనపర్తి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అపూర్వ రావు, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డిలకు నాలుగు బంగారు పతకాలు, నాలుగు సేవా పతకాలు లభించడం జరిగిందని, ఉత్తమ సేవలు అందించి నందుకు గాను ఈనెల 15వ తేదీన హైదరాబాద్, రాజ్‌భవన్, దర్బార్‌హాల్‌లో గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగ బంగారు పతకాలు, సేవా పురస్కారాలు అందిచడం జరుగుతుందని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత



అక్రమంగా బియ్యం తరలిస్తున్న బొలేరో వాహనాన్ని పట్టుకున్న పోలీస్‌లు

**అయిజ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** అయిజ పట్టణ సమీపంలోని చౌరస్తా మీదుగా అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం వాహనాన్ని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాయిచూర్, మేడికొండ రోడ్ చౌరస్తాలోవాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు బొలేరో వాహనంలో సుమారు 50 సంచుల 25 క్వింటా ళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వాహన డ్రైవర్ బోయ నర్సింహులు పరారీలో ఉండగా రేషన్ బియ్యాన్ని తరలి స్తున్న యజమానిఎరకల శివప్పను అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎర్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రాజాపూర్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** టిపిసిసి వైస్ ప్రెసిడెం ట్‌గా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను నియమించడం పట్ల రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు నసీర్‌బేగ్, గోవర్ధన్‌రెడ్డి, జడ్చర్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే నాయ కులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటూ వారిని గుర్తిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

## పందుల స్వైర విహారం

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు భోజనం చేస్తుండగా పాఠశాల ఆవరణలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి కస్తూర్బా విద్యాలయం పాఠశాలలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రహారీ గోడల చుట్టూ పందులు విహరిస్తూ విద్యార్థులను భయాందోళనలకు గురి చేసే విధంగా సంచరిస్తున్న వాటిని పట్టించుకునే నాదుడే కరువ య్యాడని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలను పందులు నాశనం చేస్తున్నా యని రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కావడంతో ఓపెన్ డ్రైనేజ్ ఉన్న ప్రాంతాల్లో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ దుర్గం దాన్ని వెదజల్లుతున్నాయి. కూరగాయలను సాగు చేసే రైతులు నష్టపోతున్నామని పలుమార్లు అధికారుల దృష్టికీ తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోతుందని వాపోతు న్నారు. పందుల యాజమానులు ప్రత్యేక షెడ్లే ఏర్పాటు చేసుకుని పందులుపెంచుకోవాలని సూచించిన పట్టించుకోవడంలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పందులు ఇండ్లలోకీ చొరబడి వస్తువులను నిందరవందర చేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కొన్ని ప్రాంతాల్ల చిన్నారులను గాయపరిచిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.పందు సంరక్షణ ప్రత్యేకప్రాంతాల్లో జాగ్ర త్తలు పాటిస్తూ పెంపకం చేస్తే బాగుంటుందని గ్రామస్తులు ఆకాం క్షిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టల్‌లో పందులు లేకుండా చర్యలు చేపట్టాలనివిద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పందులు